క్లుప్తంగా

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు



షెటిల్ ఆడుతున్న ఉపాధ్యాయులు

ముంచంగిపుట్టు: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులకు సోమవారం ఆటల పోటీలు నిర్వహించారు. మండలంలో 11 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో సోమవారం వాలీబాల్, షెటిల్, క్యారమ్స్, ఖోఖో, కబడ్డీ తదితర ఆటల పోటీల్లో ఉపాధ్యాయులు చురుగ్గా పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మంగళవారం ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు, గురువులకు సత్కరించేందుకు విద్యార్థులు ఏర్పాటల్లో నిమగ్నమయ్యారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ

మారేడుమిల్లి : మారేడుమిల్లి–చింతూరు ఘాట్ రోడ్డులో ఆర్టీసీ బస్సు, లారీ ఢీకొన్నాయి. భద్రాచలం నుంచి కాకినాడ వస్తున్న ఆర్టీసీ బస్సు మారేడుమిల్లి మీదుగా ఛత్తీస్‌గఢ్ లోడ్‌తో వెళ్తున్న లారీ ఘాట్‌లోని మలుపు వద్ద ఢీకొన్నాయి. బస్సు ఎదురు భాగం అద్దం స్వల్పంగా దెబ్బతింది. బస్సులో ఉన్న ప్రయాణికులకు ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ఆదివాసీలకు చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న కృష్ణకుమారి

డుంబ్రిగుడ: మండలంలోని పోతంగి పంచాయతీ పద్దపాడు గ్రామంలో మానవ నిరోధక సంఘం జిల్లా అధ్యక్షురాలు కమిడి కృష్ణకుమారి సోమవారం పర్యటించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్థ ద్వారా ఆదివాసీలను ఆదుకునేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా గ్రామంలోని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. పేద గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సంఘం సభ్యుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చన్నదొర మృతి పార్టీకి తీరనిలోటు



పాముగండిలో బుచ్చన్నదొర సంస్మరణ సభలో పాల్గొన్న నాయకులు

దేవీపట్నం: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పాముగండి సర్పంచ్ కోసు బుచ్చన్నదొర సంస్మరణ సభ సోమవారం పాముగండి గ్రామంలో జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ కుంజం మురళీ, పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కందుల బాజ్జీ తదితరులు బుచ్చన్నదొర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ బుచ్చన్నదొర మృతి పార్టీకి తీరని లోటు అని చెప్పారు. నాయకులు పెద్దబ్బాయిదొర, మురళీకృష్ణ, లక్ష్మణ్, బాపనమ్మ, ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీఐకు ఎస్‌హెచ్‌వోగా బాధ్యతలు



సీఐ గోపీ నరేంద్రప్రసాద్

రాజవొమ్మంగి: ఇటీవల సీఐగా పదోన్నతి పొందిన టి.గోపీ నరేంద్ర ప్రసాద్ సోమవారం రాజవొమ్మంగి స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు రాజవొమ్మంగి ఎస్ఐగా పనిచేసిన నరేంద్రప్రసాద్‌కు సీఐగా పదోన్నతి వచ్చిన సంగతి తెలిసిందే. కాగా రాజవొమ్మంగిలో ఖాళీగా ఉన్న ఎస్ఐ పోస్టును తాత్కాలికంగా భర్తీ చేస్తూ పోలీస్ శాఖ ఈ నిర్ణయం తీసుకొన్నట్టు సమాచారం.

ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు



గెమ్మెలి గ్రామంలో స్థానికులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



ముల్లుమెట్టలో సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



రావిగూడెంలో స్థానికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

జి.మాడుగుల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలో గెమ్మెలి సచివాలయం పరిధిలో గెమ్మెలి కొత్తూరు, గెమ్మెలి, రామచంద్రపాలెం గ్రామాల్లో సోమవారం జరిగిన గడప గడపకు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి 270 గడపలను సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నియోజకవర్గంలో అందిస్తున్న సంక్షేమ పథకాల సాయాన్ని గణాంకాలతో ఆమె వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దృష్టికి స్థానికులు తీసుకురాగా, వాటిని త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలుచేస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సుపరిపాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో మద్దతు ఇచ్చి మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ, సర్పంచ్‌లు ఎస్.కొండబాబు, కె.రాంబాబు, మాలన్న, ఎం.గంగరాజు, ఎంపీటీసీలు సన్యాసిదొర, చిన్నారావు, మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.మత్స్యకొండంనాయుడు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ నాగూర్‌బాబు, వైస్ సర్పంచ్ మురళి, ఎంపీడీవో చంద్రశేఖరరావు, సచివాలయ కన్వీనర్లు సూర్యప్రకాష్‌నాయుడు, గణపతి, సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మణ్, మండల మహిళా అధ్యక్షురాలు నీలమ్మ, నాయకులు అప్పలనాయుడు, లక్ష్మినాయుడు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

హుకుంపేట: ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని తడిగేరి పంచాయతీ ముల్లుమెట్ట, అల్లంపుట్టు, ఒంటిపుట్టు గ్రామాల్లో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 160 గడపలను ఎమ్మెల్యే పాల్గుణ సందర్శించారు. గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తోందన్నారు. శివారు గ్రామాల్లో సైతం అభివృద్ధి పనులు జోరుగా జరుగుతున్నాయన్నారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల సమస్యలను ఎమ్మెల్యేకు తెలియజేయడంతో ఆయన స్పందించి, త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండలరావు, సర్పంచ్ రంజిత్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు భీమలింగేశ్వరరావు, నాగరాజు, నాయకులు సింహాచలం, కామరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు

అడ్డతీగల: పార్టీలకతీతంగా, పారదర్శకంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు అన్నారు. మండలంలోని ధాన్యంపాలెం పంచాయతీలోని రావిగూడెంలో సోమవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని 215 గడపలను వారు సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరును, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగాల్లో సామాన్య ప్రజానీకానికి అవసరమైన మేరకు మౌలిక వసతులు కల్పించారన్నారు. కొండపోడు చేసుకుంటున్న గిరిజనులకు వేలాదిగా హక్కుపత్రాలు ఇచ్చారన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా స్థానికంగానే ఏ సమస్య ఉన్నా పరిష్కరించేలా ప్రభుత్వ సిబ్బందిని అందుబాటులో ఉంచారన్నారు. ఇటువంటి ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే ప్రభుత్వాన్ని మరోసారి తెచ్చుకోవడానికి ప్రజానీకం అంతా నడుంకట్టాలన్నారు. ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, సొసైటీ చైర్మన్ తోట రాజేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ నక్కా మోహన్, ఎంపీడీవో బాపన్నదొర తదితరులు పాల్గొన్నారు.

నేడు గ్రామాల్లో గడపగడపకు

సాక్షి,పాడేరు: మండలంలోని చింతలవీధి పంచాయతీలో మంగళవారం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పాల్గొంటారని, మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు తెలిపారు. తలారిసింగి, కుమ్మరిపుట్టు గ్రామాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పర్యటిస్తారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

రాజవొమ్మంగి: మండలంలోని బడదనాంపల్లి సచివాలయం పరిధిలో మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి హాజరవుతారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది హాజరుకావాలని కోరారు.

ఫ్లోరోసిస్ నివారణకు కమిటీ ఏర్పాటు



కమిటీ సభ్యులతో డీఎంహెచ్‌వో జమాల్‌బాషా

పాడేరు రూరల్ : ఫ్లోరోసిస్ నియంత్రణ, నివారణ కోసం ప్రతి ఒక్కరు కలిసి పని చేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ జమాల్‌బాషా సూచించారు.

సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఫ్లోరోసిస్ నివారణ, నియంత్రణ కమిటీని ఏర్పాటు చేశారు. చైర్మన్‌గా డీఎంహెచ్‌వో వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని చోట్ల తాగునీరు నమూనాలను సేకరించి ల్యాబ్‌లో పరీక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే పీవో భారతి, పలువురు వైద్యాధికారులు, హెల్త్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఏఎస్ఐ రెడ్డి తదితరులు

గంగవరం : మండలంలోని సూరంపాలెం గ్రామ పంచాయతీలోని రాజుపేటలొద్ది గ్రామంలో 'భవిత' సంస్థ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజులు పాటు నిర్వహించే ఈ వాలీబాల్ పోటీలను స్థానిక అడిషినల్ ఎస్ఐ జె.ఆర్.బి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన యువత అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. సభాధ్యక్షుడు, భవిత సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వరికూటి ప్రభుదాస్ మాట్లాడుతూ గిరిజన యువత దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. యువతను క్రీడల్లో ప్రొత్సహించేందుకు గ్రామాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. సూరంపాలెం సర్పంచ్ బి.శివదొర మాట్లాడుతూ గ్రామీణ యువకుల్లో క్రీడల అభివృద్ధి ఆవశ్యకతను వివరించారు. పోటీల్లో కొత్తాడ, రాజవరం, పిడతమామిడి, గొరగుమ్మి, బయ్యనపల్లి , లక్కొండ , ఆముదాలబంద , సూరంపాలెం, దోనెలపల్లి, గ్రామాలకు చెందిన 14 టీములు పాల్గొన్నాయి. పోటీలను ఫిజికల్ డైరెక్టర్లు (పీడీలు) కె.తిరుపతిరావు ,సుధాకర్, ఉప సర్పంచ్ బాపన్న దొర , మాజీ సర్పంచ్ నారాయణరావు దొర, దొర, బాపన్న దొర, ఎస్.శ్రీకాంత్ దొర, సరస్వతి, శివరత్నం, శారపు శ్రీనివాస్ దొర తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రమేష్, సర్పంచ్ త్రినాథ్‌పడాల్

కొయ్యూరు: అర్హులైన వారందరికీ పింఛన్లు అందిస్తామని ఎంపీపీ బడుగు రమేష్ తెలిపారు. మంప సచివాలయంలో సర్పంచ్ ఇంగుత త్రినాథ్ పడాల్‌తో కలిసి 11 మందికి కొత్త పింఛన్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేయడంలో ఎప్పుడూ ముందు ఉంటుందన్నారు. సచివాలయ కార్యదర్శి పవన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆధార్ నమోదు తప్పనిసరి



ఆధార్ జారీపై నెలకొన్న సమస్యలను కార్యదర్శులను అడిగి తెలుసుకుంటున్న డివిజన్ స్థాయి అధికారులు

రాజవొమ్మంగి: ఆధార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపీడీవో యాదగిరీశ్వరరావు సూచించారు. పంచాయతీ కార్యదర్శులతో ఆయన సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రతి పథకానికి ఆధార్ కార్డు అనుసంధానం తప్పనిసరి అని, వెంటనే నమోదు చేయాలని సూచించారు. ఆధార్ ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని సూచించారు. కార్యక్రమానికి హాజరైన డీఎల్‌డీఓ కోటేశ్వరావు, డివిజన్ ఆధార్ కో–ఆర్డినేటర్ డేవిడ్, డాక్టర్ మనప్ (ఐటీడీఏ రంపచోడవరం) స్థానిక ఆధార్ కేంద్రాల పని తీరుపై ఆరా తీశారు. ఆధార్ కేంద్రాల్లో తలెత్తే సాంకేతిక పరమైన సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. ఆధార్ లేని వారిని గుర్తించి మండలంలో గల ఆధార్ సెంటర్ల ద్వారా వారికి త్వరిత తిన ఆధార్ ఎన్రోల్ చేయాలని ఆదేశించారు. వివిధ పథకాలకు కీలకమైన కులం, ఆదాయం తదితర ధ్రువపత్రాలను సచివాలయాల ద్వారా లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం



కోట్నపల్లిలో పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న ఆర్జేడీ చిన్మయిదేవి, పీడీ సూర్యలక్ష్మి



ప్రీ స్కూల్ చిన్నారులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీరత్నం

హుకుంపేట: మండలంలోని కోట్నాపల్లిలో ఆర్జేడీ చిన్మయిదేవి సోమవారం పర్యటించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు.రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. పీడీ సూర్యలక్ష్మి, ఐసీడీఎస్ పీవో బాలచంద్రమణి దేవి, సర్పంచ్ బొంజుబాబు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగవరం: మండల కేంద్రంలోని ఐసీడీసీఎస్ కార్యాలయంలో సీడీపీవో సీహెచ్.లక్ష్మీ ఆధ్వర్యంలో వైఎస్సార్ సంపూర్ణ పోషన్ కిట్లు పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార కిట్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగ్‌వాడీ కేంద్రాల్లో అమలు జరుగుతున్న కార్యక్రమాలపై ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీనివాలు మాట్లాడుతూ బాలింతలు, గర్భిణీలు మంచి పోషకాహారం తీసుకోవాలన్నారు. సిడిపిఓ లక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలను, పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. వైఎస్సార్ పోషణ కిట్లను పంపిణీ చేశారు. సర్పంచ్ అక్కమ్మ , వైస్ ఎంపీపీలు రామతులసి, కె.గంగాదేవి, సూపర్‌వైజర్లు సత్యవతి, .జయలక్ష్మి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బందికి పదోన్నతి పత్రాలు



పదోన్నతి పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ అనంతబాబు తదితరులు

అడ్డతీగల: రంపచోడవరం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని గిన్నెపల్లి, దిరిసినపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ హెల్పర్లకు వర్కర్లుగా పదోన్నతి లభించింది. ఈ మేరకు ఎల్లవరంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో వారికి పదోన్నతి పత్రాలనుఎమ్మెల్సీ అనంతబాబు, రంపచోడవరం ఎంపీపీ బందం శ్రీదేవితో కలిసి అందజేశారు. రంపచోడవరం ఐసీడీఎస్ సీడీపీవో సంధ్యారాణి, ముసురుమిల్లి ఎంపీటీసీ కుంజం వంశీ, జేసీఎస్ కన్వీనర్ రామకృష్ణదొర, సీతపల్లి బాపన్నమ్మ దేవస్థాన చైర్మన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: ఆయాలను అంగన్‌వాడి వర్కర్లుగా జారీ అయిన పదోన్నతి పత్రాలను సోమవారం ఎమ్మెల్సీ అనంతబాబు తన నివాస గృహంలో లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని బీసీ కాలనీ, కింద్ర గ్రామాలకు చెందిన ఆయాలు ఈ పత్రాలను పొందారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెట్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి, వైస్ ఎంపీపీ చంద్రరాణి, ఎంపీటీసీ సభ్యురాలు గంగదుర్గ పాల్గొన్నారు.

నకిలీ ధ్రువపత్రాలను అరికట్టాలని డిమాండ్

జి.మాడుగుల: ఎస్టీ నకిలీ ధ్రువపత్రాలతో విద్య, ఉద్యోగం, ఉపాధి, రాజకీయ రంగాల్లో ప్రయోజనం పొందుతున్న వారిని గుర్తించి తొలగించటానికి ఉద్యమం తీవ్రతరం చేయాలని ఏపీ ఆదివాసీ జెఏసీ జిల్లా కన్వీనర్ రామరావుదొర, రాష్ట్ర కార్యదర్శి ఎస్.గంగరాజు తెలిపారు.

మండల కేంద్రంలో వారు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఎస్టీ దొంగ ధ్రువపత్రాలు పెరిగిపోవడం వలన అర్హులైన ఆదివాసీ యువతకు దక్కాల్సిన ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో నష్టపోతున్నారన్నారు.ఏకలవ్య పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయ నియామకాల్లో ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు అప్పలరాజు, వెంకటవరప్రసాద్, కామేశ్వరరావు తదితరలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ తీరుపై ధ్వజం



జి.మాడుగులలో తహసీల్దార్ అప్పలస్వామికి వినతిపత్రాన్ని అందజేస్తున్న సీపీఎం నాయకుల



రాజవొమ్మంగిలో తహసీల్దార్ సుబ్రహ్మణ్యంనకు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నేతలు

అరకులోయ రూరల్/ముంచంగిపుట్టు/జి.మాడుగుల/కొయ్యూరు/రాజవొమ్మంగి: అరకులోయ, ముంచంగిపుట్టు, జి.మాడుగుల, కొయ్యూరు, రాజవొమ్మంగి తదితర మండలాల్లో సీపీఎం నాయకులు సోమవారం ఆందోళన చేశారు. నాయకులు కిల్లో సురేంద్ర, ధర్మన్నపడాల్, త్రినాథ్, రామారావు తదితరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్యులపై మరింత ఆర్థిక భారం పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అటవీ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలు, హక్కులను నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. జీవో నంబర్–3ను పునరుద్ధరించాలని, రేషన్ బియ్యం పంపిణీ చేయాలని, ఆదివాసీలకు ఉద్యోగాలు కల్పించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను తహసీల్దార్‌లకు అందజేశారు. బాలదేవ్, రామారావు, దీనబంధు, ధర్మారావు, భీమరాజు , నారాయణ, సూరిబాబు, రమేష్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ పద్మ, పార్టీ కన్వీనర్ చంద్రపతి

జి.మాడుగుల: గడుతూరు పంచాయతీ కె.బి.పాలెం గ్రామానికి గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ కొర్రా పద్మ, పార్టీ కన్వీనర్ చంద్రపతి ప్రారంభించారు. రెండు కిలో మీటర్ల రోడ్డు నిర్మాణానికి సుమారు రూ.50లక్షల నిధులు మంజూరైనట్టు తెలిపారు. సర్పంచ్ అప్పలమ్మ, మాజీ సర్పంచ్ బాలయ్య, వైస్ సర్పంచ్ చిన్నయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలు రేపు

అనకాపల్లిటౌన్: స్థానిక దాడి వీరునాయుడు డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం ఉదయం 10 గంటలకు నిరుద్యోగ యువతీ యువకులకు బజాజ్ కంపెనీలో ఉద్యోగాల కొరకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కొరిబిల్లి రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులకు మాత్రమే జాబ్‌మేళాకు హాజరుకావాలన్నారు. ఎంపికైన అభ్యర్థులు అనకాపల్లి, పరవాడ, సబ్బవరం, పాడేరు, మాకవరం, నర్సీపట్నం, చోడవరం, యలమంచిలి, అరకు మండలాల్లో పనిచేయాల్సి ఉంటుందన్నారు.

అనకాపల్లిటౌన్: స్థానిక ఆదినారాయణ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ నెల 6న ఫైజర్ హెల్త్ కేర్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కొణతాల రఘునాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మేళాలో ఎంపికైన విద్యార్థులకు జిల్లాలోని పరవాడలో ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. 18 నుంచి 20 ఏళ్లలోపు వయసు కలిగి, ఇంటర్ ఉత్తీర్ణులు, డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు మాత్రమే మేళాకు హాజరుకావాలన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

కూనవరంలో శాంతి ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు తదితరులు

కూనవరం: మణిపూర్‌లో ఇటీవల చోటుచేసుకున్న సంఘటలను నిరసిస్తూ చింతూరు డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సోమవారం కూనవరం నుంచి టేకులబోరు వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఫెలోషిప్ డివిజన్ చైర్మన్ జి.గాబ్రియల్ మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలను పునావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, మతసామరస్యం పెంపొందేలా చూడాలన్నారు. అనంతరం తహసీల్దార్ కె.అనసూయకు వినతిపత్రం అందచేశారు. ఫెలోషిప్ డివిజన్ నాయకులు బి.డేవిడ్ లివింగ్‌స్టన్, వి.సువర్ణరాజు, జోనస్, ఎం.కృపారత్నం, ఎజ్రా, పి.దానియేలు, త్యాగరాజన్, డి.ధర్మారావు, ఆర్.మార్టిన్‌లూథర్, ఎస్.ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.